నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, గురువారం 27 మార్చి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# సహకార పద్ధతి.. సమీకరిస్తే లాభాలు



గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం
ఎకానమీ

**సంప్రదాయ పంటల సాగుతో రైతులు అనాదిగా నష్టాలే చవిచూస్తున్నారు. ఉద్యాన పంటల వైపు సాహసం చేయడం ఇప్పటికీ అంతంత మాత్రమే. అయితే మొఘల్ కాలంలో ఉద్యాన పంటల సాగుకు ఎంతో ప్రాముఖ్యత ఉండేది. పంటమార్పిడిలో ఉన్న లాభాల సంగతిని రైతులు గ్రహించాల్సిన తరుణమిదే. ఉద్యాన పంటల సాగు, వాటి లాభనష్టాల వివరాలు సంక్షిప్తంగా..**

**ఉద్యాన పంటల అభివృద్ధి-సమస్యలు**

- వ్యవసాయరంగ కార్యక్రమాల్లో ఉద్యాన పంటల సాగు ఒక ప్రత్యేక అనుబంధ విభాగం. మానవుడు తన ఆహార, వైద్య, సౌందర్య సంతృప్తి కోసం ప్రత్యక్షంగా ఉపయోగించే మొక్కల సాగుకు సంబంధించిందే ఉద్యాన పంటల పెంపక కార్యక్రమం.
- మానవుడు వినియోగించే పండ్లు, కూరగాయలు, పూలు, మూలికలు, అలంకార, అనేక మొక్కల సాగు, ఉత్పత్తి, అమ్మకం వంటివి ఉద్యాన పంటల పెంపకం కిందకు వస్తాయి. ఉద్యాన పంటలను ప్రధానంగా ఐదు రకాలుగా విభజించారు.

ఎ. **పండ్ల తోటలు**
- మామిడి, జామ, బత్తాయి, పైనాపిల్, Nut fruitsను పండించి కోసి, నిల్వ చేసి, ప్రాసెసింగ్ చేసి అమ్మకం చేయడాన్ని పోమోలజీ అంటారు.

**బి. కూరగాయ తోటలు**
- వంకాయ, బెండకాయ, గుమ్మడి, టమాట వంటి కూరగాయలను పండించడాన్ని Olericulture అంటారు.

**సి. మొక్క తోటలు**
- మొక్కలు, పొదలు, కాఫీ, టీ, రబ్బరు, కొబ్బరి వంటి వాటిని ప్లాంటేషన్ క్రాప్స్ అంటారు.

డి. అలంకార, ప్రకృతి శోభ పంటలు: ఇవి రెండు రకాలు
1. **పూల తోటల పెంపకం:** బంతి, చేమంతి, మల్లె, జాజి వంటి పూల పెంపకం.
2. **ప్రకృతి వ్యవసాయం:** అన్ని ప్రాంగణాలను అందంగా అలంకరించడానికి ఉపయోగించే మొక్కలు, గుబుర్లు వంటి వాటి పెంపకం.

ఇ. సుగంధ ద్రవ్యాలు
- రుచి, సువాసన కోసం వంటల్లో వేసే యాలకులు, లవంగాలు, మిరియాలు, పసుపు, అల్లం, కారం, ఉల్లి, వెల్లుల్లి వంటి వాటి పెంపకం.
- ఔషధాల తయారీలో ఉపయోగించే మూలికలు, మొక్కలు, సర్పగంధ, అశ్వగంధ, తులసి వంటి మొక్కల పెంపకం.

**ఉద్యాన పంటల ప్రాముఖ్యత**
- ఆహార ధాన్యాల దిగుబడి కంటే ఉద్యాన పంటలైన అరటి, ద్రాక్ష వంటివి అధిక దిగుబడులనిస్తాయి.
- ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు అనేక పోషకాలు, విటమిన్లు ఫైబర్ కలిగి ఉండి మానవులకు సంతులిత ఆహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
- ఈ రంగంలో పండించే పంటల ఉత్పత్తి చిన్న సన్నకారు రైతులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆదాయాన్ని కూడా పెంచుతాయి.
- వ్యవసాయ పంటల వలె కాకుండా ఉద్యాన పంటలైన పండ్లు, మొక్క తోటలు వాలుగా ఉన్న భూముల్లో కూడా పండించవచ్చు. మామిడి, జీడిపప్పు లాంటివి కొండ ప్రాంతాల్లో, కొండ వెనుక ప్రాంతాల్లోను పండించవచ్చు.
- ఈ పంటల సాగులో శ్రామిక శక్తిని ఉపయోగిస్తే ఎక్కువ మందికి ఉపాధి, అదనపు ఆదాయం లభిస్తాయి.
- ఉద్యాన పంటలు అనేక రకాలైన మందుల తయారీ ఫుడ్ ప్రాసెసింగ్ సువాసన, సౌందర్య పెంపు ఉత్పత్తుల పరిశ్రమలకు ముడిసరకుగా ఉపయోగపడుతున్నాయి.
- ఈ పంటలు తక్కువ నీటితో, బిందు సేద్యం పద్ధతిలో పండించడం వల్ల నీటి వినియోగం తక్కువ ఉంటుంది. రైతు పంట నష్టం బారిన పడకుండా కాపాడుతుంది.
- ఉద్యాన క్షేత్రాల్లో బహుళ పంటలు వేయడం వల్ల వ్యయం కూడా తక్కువగా ఉంటుంది.
- ఉద్యాన పంటలకు జాతీయ, అంతర్జాతీయ డిమాండ్ ఉంటుంది. కాబట్టి ఎగుమతులు పెరిగి విదేశీ మారక ద్రవ్యం పొందడానికి వీలుంటుంది.

**ఉద్యాన పంటల సాగు**
- మొఘల్ పరిపాలనలో ఉద్యాన పంటలకు అధిక ప్రాముఖ్యత ఉండేది. 1820లో రెవరెండ్ విలియం కేరీ అనే ఆంగ్లేయ మిషనరీ భారతీయ అగ్రి-హార్టికల్చర్ సంఘాన్ని నెలకొల్పాడు. దాని ద్వారా అనేక రకాల కూరగాయలను, పండ్లను ఈ దేశంలో ప్రవేశపెట్టారు.
- కర్ణాటక ఉద్యాన పంటల శాఖ సంచాలకుడిగా పని చేసిన డా.ఎం.హెచ్.మారిగౌడ దేశంలో ఉద్యాన పంటల అభివృద్ధికి ఎక్కువగా కృషి చేశారు. ఆయన్ని భారతదేశ ఉద్యాన పంటల పితామహుడిగా పిలుస్తారు.
- దేశంలో 1966-68 మధ్య సాధించిన హరిత విప్లవం ఫలితంగా అన్ని రకాల పంటల దిగుబడులు పెరిగాయి. కొత్త వంగడాల వాడకంతో పంటల ఉత్పత్తి పెరగడంతో ఉద్యానపంటల సాగుపై ప్రభుత్వం దృష్టి సారించింది. 1970 నుంచి దేశంలో ఉద్యాన పంటల సాగు మొదలైంది.
- నాలుగో పంచవర్ష ప్రణాళికలో కూడా మొదటి సారి నిధులు కేటాయించి ఉద్యాన పంటలను ప్రోత్సహించారు. అయినా ఏడో పంచవర్ష ప్రణాళిక కాలం నుంచే ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యం, గుర్తింపు లభించాయి.
- దేశంలో విభిన్న వ్యవసాయ వాతావరణ పరిస్థితి ఉద్యానవన పంటల సాగుకు అనుకూలిస్తాయని గ్రహించి ఎనిమిదో పంచవర్ష ప్రణాళికలో ఉద్యాన పంటల సాగుకు ఎక్కువ నిధులు కేటాయించి, తర్వాత పంచవర్ష ప్రణాళికలో దాని ప్రాధాన్యతను కొనసాగించారు.
- భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖలోని వ్యవసాయ, సహకార డిపార్ట్‌మెంట్ ఉద్యాన పంటల సాగు, పురోగతిని పర్యవేక్షిస్తుంది. పంటల విభాగం నుంచి ఉద్యాన పంటల విభాగాన్ని 1981లో వేరు చేశారు.
- ప్రభుత్వం సమర్థవంతమైన భూ వినియోగం, అభిలషణీయమైన వనరుల ఉపయోగం, నైపుణ్య శ్రామికుల ఉద్యోగిత అంశాలపై శ్రద్ధ వహించి పండ్ల తోటలు, కూరగాయలు, మొక్కల పెంపకం వంటి వాటిని ప్రోత్సహించింది.
- కొబ్బరి అభివృద్ధి బోర్డు-2006లో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ నాగాలాండ్‌లో ఏర్పాటు చేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగులకు, రైతులకు శిక్షణ ఇవ్వడం, నర్సరీల ఏర్పాటును ప్రోత్సహించడం, ఉద్యాన పంటల సర్టిఫికెట్ కోర్సులు నడపడం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం మొదలైనవి ఈ సంస్థ కార్యక్రమాలు.
- ఉద్యాన పంటల వృద్ధి కోసం ఎంఎస్ స్వామినాథన్ అధ్యక్షతన 'Group on Perishable Agriculture Commodities' చేసిన సిఫారసు మేరకు 1984లో నేషనల్ హార్టికల్చర్ బోర్డు (ఎన్‌హెచ్‌బీ) హర్యానాలోని గురుగ్రాంలో నెలకొల్పారు.
- ఉద్యాన పంటల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పండ్లు, కూరగాయల ఉత్పత్తి, ఉత్పాదకత వృద్ధి చేసే ప్రయత్నాలు చేశారు.
- భారత వైద్య పరిశోధన మండలి సిఫారసుల ప్రకారం రోజుకు తలసరి పండ్ల వినియోగం 92 గ్రా. కూరగాయల వినియోగం 300 గ్రా. ఉండాలి.
- దేశంలో రోజుకు పండ్ల వినియోగం 46 గ్రా. కూరగాయల వినియోగం 130 గ్రా. ఉంది. కాబట్టి ఉద్యానపంటల అభివృద్ధి ఆవశ్యకతను గుర్తించి హార్టికల్చర్ పంటల ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక చర్యలను ప్రోత్సహించింది. అందులో ముఖ్యమైనవి పండ్ల తోటలు పెంచే ప్రాంతాల్లోని రైతులను సహకార పద్ధతిలో సమీకరించి నర్సరీలు పెంచి, తెగుళ్లను నియంత్రించి, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచడం.
- సహకార పద్ధతిలో పట్టణ శివార్లలో పండ్లు, కూరగాయల పెంపకాన్ని ప్రోత్సహించి, మార్కెటింగ్ చేయడం.

**ఉత్పత్తి చేసిన పండ్లు, కూరగాయల నిల్వకు శీతల గిడ్డంగులను ఏర్పరచడం.**
- హార్టికల్చర్ పంటల వృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసింది. జాతీయ హార్టికల్చర్ మిషన్ స్థాపించడం, ఈశాన్య హార్టికల్చర్ సంఘటిత అభివృద్ధికి టెక్నాలజీ మిషన్ స్థాపించడం, జాతీయ హార్టికల్చర్ బోర్డు ద్వారా మూలధన పెట్టుబడి సబ్సిడీ అందించడం, టెక్నాలజీ మిషన్ ద్వారా సంఘటితంగా కొబ్బరి తోటలను అభివృద్ధి చేయడం వంటి చర్యలు హార్టికల్చర్ అభివృద్ధికి ఉపయోగపడ్డాయి.
- సూక్ష్మ వ్యవసాయం, జాతీయ వెదురు మిషన్, నాగాలాండ్‌లో కేంద్రీయ హార్టికల్చర్ సంస్థను స్థాపించడం ద్వారా హార్టికల్చర్ అభివృద్ధికి ప్రయత్నాలు జరిగాయి.

**భారత ఆర్థిక సర్వే 2022-23**
- మూడో ముందస్తు అంచనాల ప్రకారం 28.0 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో 342.3 మిలియన్ టన్నుల రికార్డు ఉత్పత్తిని సాధించారు.
- ప్రభుత్వం 55 హార్టికల్చర్ క్లస్టర్లను గుర్తించగా అందులో 12 క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ పైలట్ దశకు ఎంపిక చేసింది. ఈ కార్యక్రమం హార్టికల్చర్ క్లస్టర్ల భౌగోళిక ప్రత్యేకతను ప్రభావితం చేయడానికి, మొత్తం సరఫరా గొలుసుతో సహ ప్రీ-ప్రొడక్షన్, ప్రొడక్షన్, హార్వెస్ట్ కార్యకలాపాల సమగ్ర, మార్కెట్ నేతృత్వంలోని అభివృద్ధిని ప్రోత్సహించడానికి రూపొందించారు.

**జాతీయ ఉద్యాన పంటల మిషన్**
- ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2005, మే 19న ఆమోదించిన జాతీయ హార్టికల్చర్ మిషన్ 2005-06 నుంచి పని చేయడం ప్రారంభించింది. తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈశాన్య రాష్ట్రాలైన సిక్కిం, జమ్మూ కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో హార్టికల్చర్ సంఘటిత అభివృద్ధికి టెక్నాలజీ మిషన్ ద్వారా పథకాలు అమలు చేశారు. 10వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ పథకాన్ని కొనసాగించి రూ.845 కోట్ల వ్యయంతో 11 రాష్ట్రాల్లో హార్టికల్చర్ పంటల అభివృద్ధి పథకాలు చేపట్టారు.
- 2005-06లో దేశ స్థూల పంటల విస్తీర్ణంలో 13.0 శాతంలో హార్టికల్చర్ పంటలు పండించి, 177.41 మి.టన్నుల ఉత్పత్తి సాధించారు. 5.34 మి. హెక్టార్లలో పండించిన పండ్ల ఉత్పత్తి 52.85 మి.టన్నులుగా అంచనా వేశారు. అలాగే 17.05 మి.హెక్టార్లలో 108.20 మి.ట కూరగాయలు పండించారు. ప్రపంచ దేశాల్లో చైనా తర్వాత అత్యధికంగా పండ్లు, కూరగాయలు పండించింది భారతదేశమే. అరటి, మామిడి, నిమ్మ, బొప్పాయి, ఓక్రా పంటల్లో ప్రపంచంలో భారత్‌ది ప్రథమ స్థానం.
- 2006-07లో జాతీయ హార్టికల్చర్ మిషన్ ద్వారా పండ్లు, కూరగాయల ఉత్పత్తుల పెంపుదల పథకాన్ని 18 రాష్ట్రాల్లో రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలు చేసిన మొత్తం 259 జిల్లాలకు విస్తరించారు. ఈ పథకాలు జాతీయ స్థాయి సంస్థలైన జాతీయ హార్టికల్చర్ పరిశోధన, అభివృద్ధి ఫౌండేషన్, జాతీయ విత్తన సంస్థ, భారతదేశ రాష్ట్ర వ్యవసాయ కార్పొరేషన్ ద్వారా కూరగాయల విత్తనాల నాణ్యతను పెంపొందించి కూరగాయల ఉత్పత్తికి చర్యలు చేపట్టారు.
- టెక్నాలజీ మిషన్ పథకం కింద రాష్ట్రాలకు హార్టికల్చర్ పంటల వృద్ధికి రూ.278.40 కోట్లు కేటాయించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో జాతీయ హార్టికల్చర్ మిషన్ ద్వారా 18 రాష్ట్రాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో సంపూర్ణ హార్టికల్చర్ అభివృద్ధి పనులు చేపట్టారు. దేశంలో 16.7 లక్షల హెక్టార్ల భూమి పండ్లు, కూరగాయల పెంపకం కిందకు తెచ్చారు.
- 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో (2012-15) పండ్లు కూరగాయల ఉత్పత్తి 10.0 శాతం పెరిగింది. 24.47 మిలియన్ హెక్టార్లలో 286.2 మిలియన్ టన్నుల పండ్లు కూరగాయలు ఉత్పత్తి అయ్యాయి. ఈ కారణంగా వ్యవసాయ రంగ వృద్ధిలో హార్టికల్చర్ ప్రాముఖ్యతను సంపాదించుకుంది. శీతల గిడ్డంగులు, మార్కెటింగ్ సౌకర్యాలు విస్తృతపరిచి Farmer Producer Organisation, Farmer Interest Groups ఏర్పాటు చేసి హార్టికల్చర్ రంగ అభివృద్ధికి కృషి చేశారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### బీవోబీలో 145 ఖాళీలు..

**బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 145
- **పోస్టులు:** డిప్యూటీ డిఫెన్స్ బ్యాంకింగ్ అడ్వైజర్, గ్రూప్ హెడ్, సీనియర్ రిలేషన్‌షిప్ మేనేజర్, ప్రొడక్ట్ హెడ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** www.bankofbaroda.in

### హెచ్‌పీసీఎల్‌లో...

**హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 63
- **పోస్టులు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్ (డిప్లొమా ఇంజినీర్స్)
- **విభాగాలు:** ఫైర్ అండ్ సేఫ్టీ, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** www.hindustanpetroleum.com

### రాష్ట్రీయ కెమికల్స్‌లో...

**ముంబైలోని రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌లో స్పెషల్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 74
- **పోస్టులు:** ఆపరేటర్ ట్రెయినీ, బాయిలర్ ఆపరేటర్, నర్స్, టెక్నీషియన్ ట్రెయినీ
- **విభాగాలు:** కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.rcfltd.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కొల్లేరు సరస్సులోని ప్రధాన దీవి పేరు ఏమిటి?

గ్రూప్స్ ప్రత్యేకం
**జనరల్ నాలెడ్జ్**

**మార్చి 20 తరువాయి**



భారతదేశం - నైసర్గిక స్వరూపాలు

**76. కింది వాటిలో వింధ్యా పర్వతాలకు చెందిన సరైన వాక్యం ఏది?**
ఎ. దేశంలో వింధ్యా పర్వతాలు ఖండ పర్వతాలుగా ప్రసిద్ధి
బి. వింధ్యా పర్వతాల్లో ఎత్తయిన పర్వత శిఖరం అమర్ కంటక్
సి. ఈ పర్వతాల దక్షిణ భాగాన్ని కైమూర్ కొండలు అంటారు
డి. ఇవి తూర్పు గుజరాత్ నుంచి మధ్యప్రదేశ్ మీదుగా బీహార్ వరకు విస్తరించి ఉన్నాయి
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**77. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) - ఛోటా నాగపూర్ పీఠభూమి, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లో విస్తరించి ఉంది
ప్రతిపాదన (బి) - దేశంలో అత్యధిక ఖనిజ నిల్వలు గల ప్రాంతం
ప్రతిపాదన (సి) - మినరల్ హర్ట్‌ల్యాండ్ ఆఫ్ ఇండియా అని ఛోటా నాగపూర్ పీఠభూమికి పేరు
1) ఎ, బి సరైనవి, సి సరైనది కాదు
2) ఎ సరైనది, బి, సి కాదు
3) ఎ, బి, సి సరైనవి
4) ఎ, బి, సి, సరికాదు

**78. కింది వాటిలో మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలను సహ్యాద్రి శ్రేణులుగా పేర్కొన్న దానిలోని ప్రధాన శిఖరాలు కానివి ఏవి?**
ఎ. కల్సుబాయి శిఖరం
బి. సాత్వార్ శిఖరం
సి. మహాబలేశ్వర్ శిఖరం
డి. హరిశ్చంద్రగఢ్
1) ఎ, బి 2) బి, డి
3) సి, డి 4) పైవేవీ కావు

**79. కింది వాటిలో బాబర్ నేలలకు చెందిన అంశం?**
1) శివాలిక్ పర్వత పాదాల వద్ద ఉన్న గులక రాళ్ల క్షేత్రాన్ని బాబర్ అంటారు
2) పంజాబ్‌లో ఈ నేలలను బీట్ నేలలుగా పేర్కొంటారు
3) ఈ నేలలు గడ్డి మైదానాలకు ప్రసిద్ధి
4) ఈ మైదాన ప్రాంతాల్లో నివసించే తెగలు గుజ్జర్లు

**80. హిమాలయ పర్వత ప్రాంతాల్లో సంభవించే సహజ విపత్తులు అవి ప్రభావం దృష్ట్యా అవరోహణ క్రమంలో అమర్చితే?**
ఎ. భూకంపాలు బి. వరదలు
సి. భూపాతాలు డి. హిమపాతాలు
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి, బి
3) ఎ, బి, సి, డి 4) డి, బి, సి, ఎ

**81. కింది వాటిలో లక్షదీవులు అనే ప్రాంతానికి చెందిన అంశం?**
ఎ. దేశంలో అతి చిన్న కేంద్రపాలిత ప్రాంతం
బి. లక్షదీవుల రాజధాని కవరత్తి, పెద్ద దీవి మినికాయ్ దీవి
సి. లక్షదీవులకు సమీపంలో ఉన్న పొరుగు దేశం - మాల్దీవులు
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**82. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. బారేన్ క్రియాశీలక అగ్నిపర్వతం మధ్య అండమాన్‌లో ఉంది
బి. ప్రపంచంలో అనేక దీవుల సముదాయాన్ని ఆర్చిపెలాగో అంటారు
సి. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశపు భూభాగం - కార్ నికోబార్
డి. దేశంలో అధిక శాతం ముస్లింలు కలిగిన కేంద్రపాలిత ప్రాంతం - లక్షదీవులు
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి, డి 4) సి, డి

**83. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) హెవ్‌లాక్ దీవి - స్వరాజ్ దీవి
2) రాస్ ఐలాండ్ - నేతాజీ సుభాష్ చంద్రబోస్ దీవి
3) నీల్ దీవి - షహీద్ దీవి
4) నికోబార్ దీవిలో చిన్న దీవి - షాంపెన్ దీవి

**84. జతపరచండి.**
ఎ. అంజి దీవి 1. మహారాష్ట్ర
బి. వైపిన్ దీవి 2. పశ్చిమ బెంగాల్
సి. న్యూమూర్ దీవులు 3. కేరళ
డి. సాల్సెట్టి దీవి 4. గోవా
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**85. కింది వాటిలో నీలగిరి పర్వతాలకు చెందినది గుర్తించండి.**
1) నీలగిరి పర్వతాలను బ్లూ మౌంటేన్స్ అంటారు
2) వీటిలో ఉన్న ప్రముఖ జలపాతం - కలహట్టి
3) నీలగిరిలో నివసించే తెగలు - తోడాలు, బడగాలు
4) నీలగిరిలో ఉన్న ప్రధాన వేసవి విడిది కేంద్రం - కొడైకెనాల్

**86. కింది ప్రతిపాదనల్లో అసత్యంగా తెలిపినది?**
1) నీలగిరిలో బహుభర్తృత్వం అనుసరిస్తున్న తెగలు - తోడాలు
2) పాల్‌ఘాట్ కనుమకు దక్షిణంగా కేరళ - తమిళనాడులో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమల రూపాంతరాలు అన్నామలై కొండలు
3) తమిళనాడులో ఈశాన్య రుతుపవనాలను అడ్డగించే కొండలు అరమకొండలు
4) తమిళనాడులో ఖండ పర్వతాలకు ఉదాహరణ - పంచమలై, షెవరోయ్ కొండలు

**87. కింది వాటిని జతపరచండి.**
ఎ. కడప శిలలు 1. పెట్రోలియం, సహజవాయువులకు ప్రసిద్ధి
బి. గోండ్వానా శిలలు 2. దేశంలో అతి ప్రాచీనమైన శిలలు
సి. దార్వార్ శిలలు 3. సున్నపురాయి లభిస్తుంది
డి. రాజమండ్రి శిలలు 4. బొగ్గు ఖనిజానికి ప్రసిద్ధి
1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**88. జతపరచండి.**
ఎ. గుంటూరు 1. ఎర్రమల కొండలు
బి. కడప 2. వినుకొండలు
సి. అనంతపురం 3. అమ్రాబాద్ కొండలు
డి. నాగర్ కర్నూల్ 4. పెనుకొండలు
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**89. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : మలబార్ తీరంలో అధిక సంఖ్యలో చిలకల వంటి నిర్మాణాలు ఉన్నాయి. వాటిని కామల్స్ లేదా లాగూన్స్ అంటారు
ప్రతిపాదన (బి) : ప్రతి సంవత్సరం ఓనం ఉత్సవాల సందర్భంగా వెంబనాడ్ సరస్సులో స్నేక్ బోట్ గేమ్స్ నిర్వహిస్తారు
1) ఎ, బి సరైనవి
2) ఎ సరైనది, బి సరికాదు
3) ఎ, బి, తప్పు 4) బి సరికాదు

**90. జతపరచండి.**
ఎ. ఊలార్ సరస్సు 1. రాజస్థాన్
బి. పుష్కర్ సరస్సు 2. జమ్మూకశ్మీర్
సి. నల్ సరస్సు 3. చండీగఢ్
డి. సుక్నా సరస్సు 4. గుజరాత్
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-4, బి-2, సి-3, డి-1

**91. కింది వాటిలో కొల్లేర్ సరస్సుకు చెందినది గుర్తించండి.**
1) దేశంలో తూర్పుతీరంలో ఉన్న పెద్ద మంచినీటి సరస్సు (ఏపీ)
2) కొల్లేరు సరస్సుకు నీటిని చేరవేసే నిధులు - బుడమేరు, తమ్మిలేరు, రామిలేరు
3) దేశంలోని రామ్‌సార్ ఒప్పందంలో చేర్చిన ప్రధాన ప్రాంతం కొల్లేరు సరస్సు
4) కొల్లేరు సరస్సులోని ప్రధాన దీవి - శ్రీహరికోట

**92. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) కులు, కాంగ్రా, స్పిటి లోయలు - హిమాచల్ ప్రదేశ్
2) చంద్రాలోయ - లడఖ్, జమ్మూకశ్మీర్
3) గుల్బర్గా వేసవి విడిది కేంద్రం - సిక్కిం
4) సిమ్లా అనే వేసవి విడిది కేంద్రం - దేల్‌చార్ శ్రేణి

**93. కింది వాటిలో భిన్నమైనది గుర్తించండి.**
1) కాంచనగంగా శిఖరం
2) గాడ్విన్ ఆస్టిన్
3) చిగోరి 4) కృష్ణగిరి

**94. కింది వాటిలో పాట్‌కాయ్ పర్వత శ్రేణులు విస్తరించి ఉన్న ప్రాంతం?**
1) భారత్-నేపాల్ సరిహద్దు
2) భారత్ - బంగ్లాదేశ్ సరిహద్దు
3) భారత్- బంగ్లా-బర్మా సరిహద్దు
4) భారత్- బర్మా సరిహద్దు

**95. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : దేశంలో అతి ప్రాచీన భూ నిర్మాణం దక్కన్ పీఠభూమి
ప్రతిపాదన (బి) : ద్వీపకల్ప పీఠభూమి దక్షిణ భాగం భారత భూ నిర్మాణంలో భాగంగా గోండ్వానా ఫలకకు చెందింది
1) (ఎ) సరైనది, (బి) సరికాదు
2) (ఎ), (బి) సరైనవి ఒకదానికొకటి నిశ్చిత్తి
3) (బి) సరైనది, (ఎ) సరికాదు
4) (ఎ), (బి) సరికావు

**96. కింది వాటిలో సరికాని ప్రతిపాదన గుర్తించండి.**
1) భారత్‌లో మూడు సముద్రాల తీర రేఖగల ప్రాంతం - కన్యాకుమారి
2) ఫ్రెంచ్ కాలంలో కన్యాకుమారి - కృష్ణా డెల్టా వరకు గల ప్రాంతాన్ని కోరమండల్ తీరం అంటారు
3) వంగా తీరాన్ని కాంతి తీరంగా పిలుస్తారు
4) పైవేవీ కావు

**97. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
1) వెనిస్ ఆఫ్ ది ఈస్ట్ - అలెప్పీ
2) ల్యాండ్ ఆఫ్ టెంపుల్స్ - తమిళనాడు
3) స్టీల్ సిటీ ఆఫ్ ఇండియా - జంషెడ్‌పూర్
4) గార్డెన్ సిటీ ఆఫ్ ఇండియా - మైసూర్

**98. జతపరచండి.**
ఎ. హార్స్‌లీ కొండలు 1. అనంతపూర్
బి. మడకశిర కొండలు 2. చిత్తూరు
సి. సాత్మల కొండలు 3. పెద్దపల్లి
డి. రామగిరి గుట్టలు 4. ఆదిలాబాద్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**99. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : దిగువ గంగా మైదానంలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన సుందర్‌బన్ డెల్టా విస్తరించి ఉంది
ప్రతిపాదన (బి) : గంగా, బ్రహ్మపుత్రా నది పరిసర ప్రాంతాల్లో అవనాళిక క్రమక్షయం అధికం కాబట్టి ఈ నదులు విస్తీర్ణం పెద్ద డెల్టాలను ఏర్పరుస్తాయి
1) (ఎ) సరైనది, (ఎ) కి (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) అసత్యం
3) (ఎ), (బి) సరైనవి, (ఎ)కి (బి) వివరణ కాదు
4) (బి) సరైనది, (ఎ) సరికాదు

**100. కింది వాటిలో సరికానిది సూచించండి.**
ఎ. మాళ్వా పీఠభూమిలో ఉన్న ముఖ్య పట్టణాలు - ఉజ్జయినీ, ఇండోర్
బి. బస్తర్ పీఠభూమిలో ఉన్న దండకారణ్యం నుంచి ప్రవహించే ప్రధాన నది - ఇంద్రావతి
సి. రాజ్‌మహల్ కొండల్లో ఉన్న ఎత్తయిన శిఖరం - పార్శ్వనాథ్
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవేవీకావు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 76.1 | 77.3 | 78.4 | 79.2 | 80.1 |
| 81.1 | 82.3 | 83.4 | 84.2 | 85.4 |
| 86.3 | 87.1 | 88.1 | 89.1 | 90.1 |
| 91.4 | 92.3 | 93.1 | 94.4 | 95.2 |
| 96.4 | 97.4 | 98.2 | 99.1 | 100.4 |

ఆంజనేయులు,
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

### మీకు తెలుసా?

తెలంగాణ సంస్కృతి - కళలు, కళాకారులు

**1. బుడబుక్కలు**
- తెలవారుతుండగా వీధుల్లో తిరుగుతూ క్షుద్రశక్తులను పారదోలే బుడబుక్కల వారి గురించి తెలుగు ప్రజలందరికీ తెలుసు.
- వీరు సంచార జాతులకు చెందిన వారు. జోస్యం చెప్పడం, తాయత్తులు కట్టడం వీరి వృత్తి. సాధారణ దినాల్లో భిక్షాటన చేస్తారు.

**2. జంగాలు**
- తెలుగు గేయ సాహిత్యంలో పద్యాలను, కీర్తనలను యక్షగాన పద్ధతిలో వీళ్లు గానం చేసిన వీరజంగం కథలు ప్రసిద్ధి పొందాయి.
- ప్రాచీనకాలం నుంచి జానపద సాహిత్యం వీరి వలనే ఊపిరి పోసుకుంది.
- వీరు ప్రముఖంగా శైవగాథలనే వీరావేశంగా చెప్పారు.